Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 198 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 06 ఫిబ్రవరి 2026







## కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల

అనంతపురం: కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర



**వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి**

**శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు**

**తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది**

**కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు**

**కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్**

**అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం**

**దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం**

**మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ**

అమరావతి: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని

పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు.

దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు

మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది.



## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

హైదరాబాద్: గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

**వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు**

**ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ**

**సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు**

**మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం**



అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ది కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కళ్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మేఘాలయ బొగ్గుగనిలో పేలుడు

## పదిమంది కూలీల దుర్మరణం

షిల్లాంగ్: మేఘాలయలో బొగ్గుగనిలో గురువారం భారీ ప్రమాదం జరిగింది. అందులో పేలుడు సంభవించడంతో 10 మంది కూలీలు ప్రాణాలు కోల్పోయారు. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు వెల్లడించిన కథనాల ప్రకారం.. గనిలో బొగ్గు తవ్వకాలు చేపడుతోన్న సమయంలో ఈ పేలుడు జరిగింది. దాంతో కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో ఎక్కువమంది అస్సాంకు చెందినవారిగా తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. అయితే పేలుడుకు గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. మేఘాలయలో ర్యాట్‌హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలను 2014లోనే జాతీయ హరిత ట్రైబ్యునల్ నిషేధించింది. సమాంతరంగా సన్నని గుంతలు తవ్వుతూ బొగ్గును బయటకు తీసే పద్ధతినే ర్యాట్ హోల్ మైనింగ్‌గా వ్యవహరిస్తారు. ఇలా నేలలో ఇరుకైన గుంతలను తవ్వడాన్నే ర్యాట్ హోల్‌గా పేర్కొంటారు. సుమారు నాలుగు అడుగుల వెడల్పుతో మాత్రమే ఉంటుంది. కేవలం ఒక్క మనిషి మాత్రమే వెళ్లగలడు. కాగా.. ఎన్‌జీటీ నిషేధాన్ని నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.



# శ్రీవారికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా

**జగన్‌ను దెబ్బతీయడమే బాబు లక్ష్యం**

**అందుకే వ్యవస్థలను వాడుకున్నారు**

**ఇప్పడేమో శ్రీవారిని వాడుకుంటున్నారు**

**టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**



తిరుపతి: వైసీపీ, మాజీ సీఎం జగన్‌ను నాశనం చేయాలని సీఎం చంద్రబాబు అనేక కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దానికోసం ఇప్పటి దాక వ్యవస్థలను వాడుకున్నారు.. ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని వాడుకుంటున్నారని విమర్శించారు. దొరికిపోయిన దొంగలు అనేలా చంద్రబాబు, పవన్, బీజేపీ నేత మాధవ్ ప్రెస్ మీట్ ఉందన్నారు. తప్పులు చేసినందుకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని జగన్ డిమాండ్ చేస్తే.. ఉలిక్కిపడి చంద్రబాబు ఈరోజు ముగ్గురు నేతలను తీసుకుని వచ్చారన్నారు. అవసరం అయితే గొడ్డు మాసం తింటాను అని పవన్ కళ్యాణ్ చాలాసార్లు చెప్పారని ఆరోపించారు. చంద్రబాబుకు అమ్ముడుపోయి పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడారన్నారు. స్వామికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా?.. ఇంకా ఎవరు లేరా? అని ప్రశ్నించారు చంద్రబాబు హయాంలోనే వేలాది ఆలయాలు కూల్చివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో మద్యం అమ్మారని.. బిర్యానీ తిన్నారన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇలా ఎన్నో దారుణాలు జరిగాయని విమర్శించారు.. మంచి పనులే చేస్తే అలిపిరి దగ్గరే చంద్రబాబుపై బాంబు దాడి ఎందుకు జరిగింది? సిట్ రిపోర్టులో ఏముంది...జబ్బు పడినా అవులు, అనారోగ్యంతో ఉన్న ఆవుల వల్ల కూడా అలా జరుగుతుందని రిపోర్టులో ఉంది.సిట్ ఇచ్చిన చార్జ్ షీట్ గురించి ఇప్పటి వరకు మాట్లాడటం లేదు.. రిటన్ చేసినా నాలుగు ట్యాంకులను మళ్ళీ తిరుమల పంపించింది కూటమి ప్రభుత్వం. కొరియా నుంచి వచ్చిన కెమికల్స్ తెచ్చారంటూ కొత్త రాగం పాడుతున్నారు. సిట్ ఇచ్చిన రిపోర్టులో ఎక్కడ అనిమల్ ఫ్యాక్ట్ లేదని చెప్పారు. తన భాగస్వామ్య పార్టీలతో జగన్ పై కుట్రకు చేస్తున్నారు.. దీని వెనుక కుట్ర ఉంది అంటూ అబద్దాలు చెబుతున్నారు . ఏకసభ్య కమిషన్ వేసి మమ్మల్ని నేరస్థులుగా చేయాలనే ప్రయత్నం తప్ప ఎమీలేదు. అయోధ్యకు కూడా కల్తీ నెయ్యితో తయారు చేసినా లడ్డూలు పంపారని పవన్ కళ్యాణ్ అబద్దాలు చెబుతున్నారు. చెప్పిన అబద్దాన్నే పదేపదే పవన్ కళ్యాణ్ చెబుతున్నారు.. నిబంధనలు సడలించడం ద్వారా ఒక కొత్త కంపెనీ అయినా వచ్చిందా? దానికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ప్రీమియర్ డైరీ ద్వారా చంద్రబాబు హాయంలో రూ. 271కి నెయ్యి సరపరా చేశారు. ఇది పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలి.. గత ఐదేళ్ళ భక్తుల రద్దీ తగ్గిందని విచారణ చేయించి నిరూపించే దమ్ము చంద్రబాబుకు ఉందా? అని భూమన వ్యాఖ్యానించారు.

## మేడారం హుండీల లెక్కింపు ప్రారంభం

హనుమకొండ: ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతోంది. గురువారం హనుమకొండలోని తితిదే కల్యాణ మండపంలో మంత్రి కొండా సురేఖ కొబ్బరికాయ కొట్టి ఈ లెక్కింపును ప్రారంభించారు. ఈసారి మేడారంలో 788 హుండీలను అధికారులు ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి తమ కానుకలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హుండీల లెక్కింపునకు 10 రోజుల సమయం పట్టే అవకాశముంది. గతసారి రూ.13కోట్ల ఆదాయం వచ్చినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

హైదరాబాద్: తెలంగాణను రక్షించుకోవాలంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వాలు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్ధా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్దీ మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

న్యూఢిల్లీ: ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత దిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు
పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. దిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందించినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

### కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే

అమరావతి: శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ

జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు



ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంక కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోం దన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు.
తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా..ం
మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి. బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ది పొందారు. 2014 తర్వాత ఎ÷-లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు



కరీంనగర్,ఫిబ్రవరి 5(ఆర్ఎన్ఎ): ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి.పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు



రాజన్న సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు.
ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిందో చెప్పాలి.
రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

## కెసిఆర్-పై విషం కక్కుతున్న సిఎం రేవంత్

హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వికృత మాటలకు సభ్య సమాజం ఛీ కొడుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జాతిపిత అన్నందుకు రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చూస్తుంటే ఆవేదన కలుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వరుస విమర్శలపై మాజీ మంత్రి హరీశ్ రావు గురువారం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్‌ను జాతిపితగా తెలంగాణ సమాజం పిలుచుకుంటే రేవంత్ రెడ్డికి ఎందుకు కడుపునొప్పి అని ప్రశ్నించారు. బూతుల ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. పాలన చేతకాక సీఎం రేవంత్ రెడ్డి నిరాశ నిస్పృహలో ఉన్నారని చెప్పారు. నీతి లేకుండా జాతి అని మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ వైఖరిని ఎండగట్టారు.సీఎం రేవంత్ రెడ్డి భాష, అరాచకాలపై స్పందించాలంటూ తెలంగాణ మేధావులకు ఈ సందర్భంగా హరీశ్ రావు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి అదుపు తప్పి ఎలా మాట్లాడుతున్నారో గమనించాలంటూ కొడంగల్ నియోజకవర్గ ప్రజలకు సూచించారు. ఇలాంటి ముఖ్యమంత్రి తెలంగాణకు ఉండటం మన దౌర్భాగ్యమన్నారు. ఏడేళ్లలో ఎస్ఎల్‌బిసి టన్నెల్‌ను 11 కిలో కిలోమీటర్లు బీఆర్ఎస్ ప్రభుత్వంలో తవ్వామని.. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వంద మీటర్లు కూడా తవ్వలేదని విమర్శించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాదంలో శవాలు బయటకు తీసుకురాలేని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడితే అమరవీరుల ఆత్మ ఘోషిస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి హేట్ స్పీచ్‌పై ఉపన్యాసం ఇచ్చారని.. అదే వేదికపై రేవంత్ రెడ్డి హేట్ స్పీచ్‌కు లైవ్ డెమో ఇచ్చారని తెలిపారు. ప్రతిసారీ డైవర్షన్ చేయాలనుకుంటే ప్రజలే రేవంత్‌ని ముఖ్యమంత్రి పదవి నుంచి డైవర్షన్ చేస్తారని చెప్పారు. ప్రతి నెలకో కుంభకోణానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు హరీష్ రావు. గ్యారెంటీలు నిల్.. స్కామ్‌లు ఫుల్ అంటూ రేవంత్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పొరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయటపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్టపి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం.వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు.

# డా. దేశెట్టి శ్రీనివాసులు, డ్రాయింగ్ టీచర్ హారికలకు జాతీయ ఆచార్య పురస్కారాలు..

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ ఫిబ్రవరి. 05**

చోడవరం చిత్రకళా నిలయం ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన ఇద్దరు ఉపాధ్యాయులు జాతీయ స్థాయి గౌరవానికి ఎంపికయ్యారు.

శ్రీ నవనంది హై స్కూల్ కు చెందిన డ్రాయింగ్ మాస్టర్ డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు, తన శిక్షణలో 16 మంది చిన్నారులు చిత్రలేఖనంలో గోల్డ్ మెడల్స్ సాధించేందుకు కృషి చేయడంతో జాతీయ ఆచార్య పురస్కారం కు ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని ఈ నెల 7వ తేదీన అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించే కార్యక్రమంలో ఆయన అందుకోనున్నారు. ఈ విషయాన్ని చిత్రకళా నిలయం నిర్వాహకులు బొడ్డేటి సూర్యనారాయణ తెలిపారు.

అదేవిధంగా, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన డ్రాయింగ్ టీచర్ హారిక, తన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించేందుకు మార్గదర్శకత్వం వహించడంతో జాతీయ ఆచార్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ అవార్డును కూడా అదే రోజు చోడవరం ప్రేమ సమాజం ఫంక్షన్ హాల్ లో అందజేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

పురస్కారాలకు ఎంపికైన ఈ ఇద్దరు గురువులను కళా వర్గాలు, పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు.




# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం. వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి

మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

# షుగర్ ఉన్నవారు తినొచ్చా..



షుగర్ ఉన్నవారు.. డైట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తియ్యని ఫుడ్స్ తినకూడదని అంటారు. మరి ఖర్జూరాలు తినొచ్చా లేదా అనేది తెలుసుకోండి.

ఖర్జూరంలో ఎన్నో హెల్దీ బెనిఫిట్స్ ఉంటాయి. వీటిలో పోషకాలు, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ ఎ, ఐరన్, కాల్షియం, కాపర్, సోడియం, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా సెలీనియం ఉంటుంది. ఇమ్యూనిటీని పెంచుతుంది.

మధుమేహం.. ప్రజెంట్ లైఫ్‌లో చాలా మంది ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్. ఇది ఈ రోజుల్లో పిల్లల్లోనూ కనిపిస్తుంది. వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు దానిని కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. స్వీట్స్ తినడంవల్ల ఈ సమస్య ఎక్కువ అవుతుందనే వాదన ఉంది..



రోజుకి ఎన్ని తినొచ్చు.. నిజానికి ఖర్జూరాలు తియ్యగా ఉన్నప్పటికీ షుగర్ ఉన్నవారు తినొచ్చు. దీనిలో గ్లైసెమిక్ ఇండెక్స్ 43 నుంచి 55 శాతం వరకూ ఉంటుంది. కాబట్టి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు త్వరగా పెరగవు. అందుకే, వీటిని తినొచ్చు. ఇందులోని ఫైబర్ కంటెంట్ షుగర్ వారికి హెల్ప్ చేస్తుంది. దాదాపు 100 గ్రాముల ఖర్జూరంలో 8 గ్రాముల ఫైబర్ ఉంటుంది.

గ్లైసెమిక్ ఇండెక్స్.. డేట్స్ తియ్యగా ఉన్నప్పటికీ, వాటిలో గ్లైసెమిక్ తక్కువగా ఉంటుంది. ఇది షుగర్ సమస్యకి ఎలాంటి సమస్యని కలిగించదు. గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటే, రక్తంలో చక్కెరలో ఆకస్మిక స్పైక్స్‌ల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వేరే స్వీట్స్‌తో పోలిస్తే డేట్స్ గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.

తినే ముందు.. ఖర్జూరాలతో అతిగా తీసుకోవద్దు. తక్కువగా తినండి. అయితే, వీటిని తినే ముందు డాక్టర్‌ని సంప్రదించాలి. వారిచ్చే సలహాల ప్రకారమే ఈ డేట్స్‌ని తినడం మంచిది.

# లివర్‌ను ఆరోగ్యంగా ఉంచే.. సూపర్ ఫుడ్స్..!



ప్రపంచ జనాభాలో సుమారు 38% మంది ఫ్యాటీ లివర్ కారణంగా ఇబ్బందిపడుతున్నారని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. చాలామంది లివర్ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలో 500పైగా పనులు నిర్వహిస్తుంది. కాలేయం మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలెస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. ఇలాంటి ముఖ్యమైన అవయవాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యం. మీ లివర్ ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. కొన్ని సూపర్ ఫుడ్స్ సహాయపడతాయి.



పసుపు..

పసుపులో కర్కుమిన్ అనే పదార్థం ఉంటుంది. కర్కుమిన్‌లో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. పసుపు శరీరంలోని మంటను తగ్గిస్తుందని, లివర్‌కు హానిచేసే ముప్పులను నివారిస్తుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పసుపు శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. మీ డైట్‌లో పసుపు కచ్చితంగా చేర్చుకోండి. గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి, శరీరంలో ఆక్సిడెటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తాయి. గ్రీన్ టీలో కాటెచిన్ కంటెంట్.. లివర్ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోని వాపును తగ్గించడం ద్వారా.. లివర్ పనితీరును మెరుగుపరుస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే.. లివర్ సమస్యల ముప్పు తగ్గుతుంది.











సిట్రస్ పండ్లు..

ద్రాక్ష, నిమ్మ, కమల, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో నారింగిన్, నరింగెనిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించి.. అనారోగ్యాల ముప్పు తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు.క్రూసిఫరస్ కూరగాయలు.. క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రకోలీ వంటి క్రూసిఫరస్ కూరగాయలలో.. గ్లూకోసినోలేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని డిటాక్స్ చేయడానికి సహాయపడే ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఈ కూరగాయలలోని సమ్మేళనాలు మీ శరీరంలోని టాక్సిన్స్, వ్యర్థ పదార్థాలను తొలగిస్తాయి. క్రూసిఫరస్ కూరగాయలు మీ డైట్‌లో చేర్చుకుంటే.. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది.

ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండె ఆరోగ్యాన్ని రక్షించడానికే కాదు.. లివర్ పనితీరును మెరుగుపరచడానికీ సహాయపడతాయి. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. మీ డైట్‌లో సాల్మన్, మాకరల్, ట్యూన్, అవిసె గింజలు, చియా సీడ్స్, అవకాడో వంటి ఆహార పదార్థాల్లో ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తుంది.


బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తాయి. అంతకు మించి, బీట్‌రూట్‌లో బీటైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని డిటాక్స్ చేస్తుంది. తద్వారా లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.

వాల్‌నట్స్.. వాల్‌నట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో యాసిడ్స్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే వాల్‌నట్స్ శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇవి లివర్ డిటాక్స్ పనితీరుకు సహాయపడతాయి. మీ లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. ప్రతిరోజూ వాల్‌నట్స్ తీసుకోండి.

# నీటితో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గి జుట్టు పెరుగుతుందట..

చుండ్రు.. ఈ సమస్యతో చాలా మంది బాధపడతారు. ఈ సమస్య వచ్చిదంటే చాలు జుట్టు బలహీనమవ్వడమే కాకుండా రాలుతుంటుంది. స్కాల్ఫ్ ఇన్ఫెక్షన్‌కి కారణమవుతుంది. మరి చుండ్రుని దూరం చేయాలంటే ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.





చుండ్రు చాలా చిరాకుగా ఉంటుంది. తలలో ఎక్కువగా దురద ఉంటుంది. దీని వల్ల జుట్టు పాడవుతుంది. అంతేనా, జుట్ట రాలడం దగ్గర్నుంచి ఇన్ఫెక్షన్ కూడా వస్తుంది. ఇలాంటి సమస్యల నుంచి బయటపడాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అందులో భాగంగా ఇంట్లోనే దొరికే కొన్ని పదార్థాలతో చుండ్రుని దూరం చేయొచ్చు. అదెలానో చూద్దాం.

కరివేపాకు నీరు.. కరివేపాకు జుట్టు పెరుగుదలకి, జుట్టు నెరసిపోకుండా హెల్ప్ చేస్తుంది. నూనెలో కరివేపాకు వేసి వేడి చేసి ఆ నూనెని జుట్టుకి అప్లై చేయండి. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకు నీరు వాడడం వల్ల చుండ్రుని కూడా దూరం చేస్తుంది. కరివేపాకు రసంలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చుండ్రుని దూరం చేస్తాయి.

పసుపు నీరు.. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. పసుపు నీటితో తలని కడిగితే మీ జుట్టుకి లాభాలు ఉన్నాయి. ఇది చుండ్రుని పోగొట్టడంలో హెల్ప్ చేస్తుంది. పచ్చి పసుపుని గ్రైండ్ చేసి నీటిలో వేసి మరిగించి ఆ నీటితో తలని కడగండి.



నిమ్మరసం.. నిమ్మకాయ సహజంగానే చుండ్రుని దూరం చేస్తుంది. నిమ్మరసం చుండ్రుకి ఉపయోగపడుతుంది. ఎందుకంటే, ఇది చుండ్రుకి కారణమయ్యే ఫంగస్‌ని పాడు చేస్తుంది. తలలో నూనె ఉత్పత్తిని తగ్గిస్తుంది.

వేప నీరు.. ఇన్ఫెక్షన్, అలర్జీలను దూరం చేయడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది. వేప నీరు చుండ్రుని పోగొడుతుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇది జుట్టు మూలాల్లో పేరుకుపోయిన దుమ్మని దూరం చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. తలస్నానం చేసేటప్పుడు ఏదైనా షాంపూ వాడితే మంచిది.





మెంతి నీరు... జుట్టుని మెంతి నీటితో కడిగితే చుండ్రు తగ్గుతుంది. అంతేకాకుండా, జుట్టు బలంగా, పొడుగ్గా పెరుగుతుంది. మెంతులని రాత్రంతా నీటిలో నానబెట్టి పేస్టులా చేయాలి. తర్వాత పేస్టుని జుట్టుకి రాస్తే బలంగా మారడంతో పాటు చుండ్రు దూరమవుతుంది.

ఉత్తేజిత దినపత్రిక

# కూటమి ప్రభుత్వ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆడబిడ్డ నిధి ఏమైనట్టు బాబు:

## ఏపీ మహిళా సమాఖ్య (NFIW)

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఫిబ్రవరి 5 గురువారం 2024 ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వానికి అధికారమే దాహంగా నోటికి వచ్చిన హామీలను చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందని అందులో ఆడబిడ్డ నిధి మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డ నిధి హామీని విస్మరించడం చంద్రబాబుకు తగునా అనీ ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ,శ్రావణి, తెలిపారు. ఎమ్మిగనూరుకు 6 తేదీన చంద్రబాబు వస్తున్న సందర్భంగా సిపిఐ కార్యాలయంలో గురువారం రోజున మహిళా సమాఖ్య ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శియు ఈరమ్మ అధ్యక్షత వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపాలనే లక్ష్యంతో టిడిపి,జనసేన,బిజెపి కూటమి పేరుతో ప్రజలకు వచ్చి చంద్రబాబు నాయుడు ప్రజలకు అనేక అమలు చేయని హామీలు ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రధానంగా మహిళలకు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారికి ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామని చెప్పి మహిళలతో ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్న ఇప్పటివరకు ఆడిబిడ్డ నిధి కింద ఎంతమంది మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇచ్చారో చంద్రబాబు నాయుడు చెప్పాలని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ను సూటిగా ప్రశ్నించారు.రాష్ట్రంలో 19 నుండి 59 సంవత్సరాల మధ్య గల మహిళలు 1.80 కోట్ల మంది ఉన్నారని వారికి నెలకి 1500 ప్రకారం అయితే ఒక మహిళకు ఏడాదికి 18000 అయితే,1.80 కోట్ల మందికి మహిళలకు ఏడాదికి 32.40 కోట్లు అవుతుందని ఇప్పటివరకు ఆడబిడ్డ నిధి పథకాన్నికి రెండు సంవత్సరాలు అమలు చేయకపోవడంతో 64,800 కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయని,ఇప్పటి వరకు ఏ మహిళకు ఇవ్వకుండా మహిళలను మోసం చేశారూ, అదేవిధంగా 2014 ఎన్నికల సందర్భంగా అధికారంలోకొస్తే మహిళలకు పసుపు కుంకుమ ఇస్తామని హామీ ఇచ్చి అప్పుడు కూడా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మహిళలను మోసం చేయడంతో 2019 ఎన్నికలలో బాబు ప్రభుత్వాన్ని మహిళలు చీర గాజులు పెట్టి ఇంటికి సాగనంపడం జరిగిందని చంద్రబాబు నాయుడు గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా స్పందించి ఎమ్మిగనూరుకు వస్తున్న సందర్భంగా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని లేని పక్షంలో 2029 ఎన్నికలలో మీ ప్రభుత్వాని మహిళలు ఇంటికి సాగనంపుతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య కార్యకర్తలు వాణి, రేణుక, లక్ష్మీ, పద్మ ,భాగ్యలక్ష్మి, ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ ఉద్యమంలో ఏనుగుబాల గ్రామంలో అసురులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు.



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 5 గురువారం మండలం ఏనుగుబాల గ్రామంలో అమరవీరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో పిబ్రవరి 4న సాయంత్రం 7గంటలకు అమరవీరుల సంతాప సభ కామ్రేడ్ షాంషన్ అధ్యక్షుతన బహిరంగంగా సభ నిర్వహించారు. ఈ సభ లో సీపీఐ న్యూడేమాక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి బివి మల్లికార్జున, అడ్వకేట్ చార్లెస్, ఏపీ రైతు కూలీ సంఘం ఎస్ రాజు, కొలిమి ప్రసాద్, జయన్న, ఐ ఎఫ్ టి యూ నాయకులు కే నరసన్న, కే. ప్రసాద్, జీ. ఎంకప్ప, కే. అనిఫ్ పిడి ఎస్ యూ నాయకులు ఎం.రవి మాట్లాడుతూ విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి, కామ్రేడ్ నీలం రామచంద్రయ్య వారు చూపిన బాటలోనే కామ్రేడ్ రామన్న గౌడ్ విప్లవ కమ్యూనిస్ట్ పార్టీ ఏనుగుబాల గ్రామంలో రైతు కూలీ సంఘం నిర్మాణం చేసి పేద ప్రజలను చైతన్య వంతులను చేసి సమసమాజం నిర్మాణం కోసం గ్రామంలో అంటరాని తనం, పాలేరు వ్యవస్థ, అధిక వడ్డీలు, కూలీ పనులు చేసే ప్రతి ఒక్కరికీ కూలీ రెట్లు పెంచాలని భూస్వాముల క్రింద ఉన్న భూములను పేద ప్రజలు పంచాలని అనేక పోరాటాలు చేశారు. గ్రామంలో పిల్లలకు విద్య అందించాలానే ఉద్దేశంతో ఏనుగుబాల గ్రామంలో స్కూలను నిర్మాణం చేయడం జరిగింది. అలాగే గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేయడం జరిగింది. ఈ గ్రామంలో పార్టీ తరపున సర్పంచ్ ఎన్నికలు లోన గ్రామంలో ప్రజలను చైతన్య చేసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ పోరాటంలో అమరులైన అమరవీరులందరికీ విప్లవ జోహార్లు అర్పించి వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మరియు ఎన్నికలలో ఇచ్చిన హామీలపై అమలు చేయుటకు ప్రజలు ఐక్యంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

# అలగనూరు రిజర్వాయర్ దుస్థితిపై బైరెడ్డి ఆగ్రహం -- "సీమ ప్రాజెక్టుల పేరుతో వైసీపీ లూటీ"..

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూర్.. ఫిబ్రవరి. 06**




నంద్యాల జిల్లా, మిడుతూరు మండలంలోని అలగనూరు రిజర్వాయర్‌ను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి గురువారం పరిశీలించి అక్కడి దుస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వాయర్ కుంగిపోయి నిరుపయోగంగా మారిన ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించిన ఆయన, గత ఐదేళ్లుగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు.
అలగనూరు ప్రాజెక్టు దెబ్బతిన్నా వైసీపీ నాయకత్వం పట్టించుకోలేదని బైరెడ్డి ఆరోపించారు. రైతులకు ప్రాణాధారమైన సాగునీటి వనరులు నాశనమవుతున్నా చర్యలు తీసుకోలేదని అన్నారు.
ఈ సందర్భంగా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై కూడా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. "ఇది రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కాదు, నెల్లూరు లిఫ్ట్ ఇరిగేషన్" అంటూ ఆరోపించారు. సీమ ప్రజలకు ఉపయోగం లేకుండా పేర్లు మార్చి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాజెక్టులను చూపిస్తున్నారని విమర్శించారు.
లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాంతంలో వైసీపీ నేతలు సమావేశం నిర్వహించడాన్ని బైరెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేయడానికే ఆ మీటింగ్‌లు పెడుతున్నారని అన్నారు. "వైసీపీలో ఒక్క నాయకుడికి కూడా వ్యవసాయం మీద అవగాహన లేదు. ఉన్నవాళ్లంతా రియల్ ఎస్టేట్ వ్యాపారులే" అంటూ విమర్శించారు.
నీటి ప్రవాహాల గురించి మాట్లాడే నాయకులకు క్యూసెక్కులు అంటే ఏమిటో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సాగునీటి అంశాలను సీరియస్‌గా చూడకుండా రాజకీయ ప్రచారానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.గత వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టుల పేర్లు చెప్పి భారీ స్థాయిలో అవినీతి, లూటీ జరిగిందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో నిధులు ఖర్చు చేసినట్లు చూపించి, భూమిపై పనులు మాత్రం కనిపించలేదని విమర్శించారు.
రాయలసీమ ప్రాజెక్టులపై జరిగిన ఖర్చులు, పనుల పురోగతిపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని బైరెడ్డి డిమాండ్ చేశారు. అలగనూరు రిజర్వాయర్‌ను అత్యవసరంగా పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జవీ చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం. AIYF




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 5 గురువారం ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇస్తామని ఆపద్దపు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు వైఖరిని నిరసిస్తూ,ఫిబ్రవరి 6న కలుగొట్లలో జరిగే సభను అడ్డుకుంటామని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పీ రాజీవ్ జిల్లా సమితి సభ్యులు ఎ రాజు. పత్రికా సమావేశంలో హెచ్చరించారు.ఈ సందర్భంగా పి రాజీవ్ ఎం రాజు. చిన్న లు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రత్యేక జాబ్ క్యాలెండర్ పిలుస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల పూర్తి చేస్తామని ఎన్నికల్లో తప్పుడు హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్ గా అభివృద్ధి చేసి యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని గొప్పలు చెప్పుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు లెక్క వలసలు వెళ్లే పరిస్థితి నెలకుంది. చదువుకున్న యువత నోటిఫికేషనల్ల కోసం ఎదురుచూస్తూ కోచింగ్ సెంటర్స్ లో మగ్గుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఓర్వకల్లు పరిశ్రామిక హబ్ లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ దాదాపు ?6,500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఎన్నికల హామీ జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి గుర్తు చేసేందుకు ఫిబ్రవరి 6న కలుగోట్లలో జరిగే చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ పట్టణ నాయకులు చిన్న తదితరులు పాలొగొన్నారు

# ప్రతి ఇంటికి అక్షర దీపం వెలగాలి" -- నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి..

**ఉత్తేజిత ప్రతినిధి. నందికొట్కూరు ఫిబ్రవరి. 06**



నందికొట్కూరు పట్టణంలో నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని హాజీనగర్ ఉర్దూ పాఠశాలలో గురువారం నిర్వహించిన "ఉల్లాస్ -- అక్షర ఆంధ్ర" కార్యక్రమం భాగంగా వలంటీర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది.
సమాజంలోని ప్రతి ఒక్కరికీ జీవితకాల అభ్యసన అవకాశాలు కల్పించడం, నిరక్షరాస్యులకు చదువు నేర్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా కమిషనర్ వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో చదువు రాని పెద్దలను గుర్తించి, వారికి ప్రతిరోజూ సాయంత్రం ఒక గంటపాటు పాఠాలు చెప్పేలా వలంటీర్లు క్రమబద్ధంగా పనిచేయాలని సూచించారు. అక్షరాస్యత పెంపొందితే వ్యక్తిగత జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా సమాజ అభివృద్ధికి బలమైన పునాది పడుతుందని ఆయన అన్నారు.
ఈ శిక్షణా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి,ప్రమీలమ్మ, సిఓ అర్చన, జయంతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోడుమూరు నుంచి చలో పోతులపాడు

**ఉత్తేజిత న్యూస్ ఫిబ్రవరి 05 సి. బెళగల్**



కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,కుడా మాజీ చైర్మన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు కోడుమూరు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు, రైతులు రాయలసీమకు చంద్రబాబు చేస్తున్న తీరని ద్రోహంపై వైఎస్సార్ సీపీ గురువారం తలపెట్టిన చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి కోడుమూరు నియోజకవర్గం నుంచి కోడుమూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు,శ్రేణులు, ప్రజలు, మేధావులు,రైతులు భారీగా తరలివెళ్లారు.



# రాయలసీమ హక్కుల కోసం పోతిరెడ్డిపాడు సభ ఘన విజయం..

**వైఎస్ఆర్సిపి చలో పోతిరెడ్డిపాడు కార్యక్రమానికి భారీ జనసంద్రం..**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు. ఫిబ్రవరి..05:**

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో పోతిరెడ్డిపాడులో నిర్వహించిన భారీ బహిరంగ సభ ఘన విజయవంతమైంది. రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ఆధ్వర్యంలో, నందికొట్కూరు ఇంచార్జ్ డాక్టర్ దారా సుధీర్ ఏర్పాటులో ఈ సభ జరిగింది.ఈ సభకు వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం ఎడారి ప్రాంతమని గుర్తించి, సాగునీరు--తాగునీటి అవసరాల కోసం డాక్టర్ వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి దూరదృష్టితో ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో సుమారు 80 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్య జరిగిన రాజకీయ ఒప్పందాల కారణంగా ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. రైతుల సంక్షేమం వైఎస్సార్ కుటుంబానికి ఎప్పుడూ ప్రాధాన్యమని, వైఎస్ఆర్సిపి పార్టీ బడుగు, బలహీన వర్గాలు, రైతులు, కార్మికుల పార్టీ అని పేర్కొన్నారు.
రాయలసీమకు రావలసిన సాగునీరు, తాగునీటి హక్కుల కోసం వైఎస్ఆర్సిపి పార్టీ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయించేందుకు ప్రజలు, రైతులు ఐక్యంగా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
2029లో వైఎస్ఆర్సిపి మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని డాక్టర్ వైఎస్సార్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజమైన దూరదృష్టి గల నాయకులని కొనియాడారు.
రాజకీయాలకు అతీతంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సాగునీరు, తాగునీరు హక్కులు సాధించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, మాజీ మేయర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం మా పాలనలో అభివృద్ధి జరుగుతోంది

## సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి కర్నూలు ఫిబ్రవరి 5 గురువారం**




తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని, తమ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోం దని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని 46వ వార్డు నరసింహారెడ్డి నగర్లో వార్డు ఇంచార్జి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధానంలో పనిచేస్తున్నామన్నారు. గతంలో కొందరు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. వారి వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు.ఒక టార్గెట్ పెట్టుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నట్లు తెలిపారు. కర్నూల్ జిల్లా ఓర్వకల్లుకు ఇప్పటికే 10 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చామన్నారు. ఇప్పటికే రిలయన్స్, ఇతర కంపెనీలు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగ సంతోషంగా జరుపుకోవాలన్నారు. వార్డులోని అబ్దుల్ కలాం పాఠశాల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, జేమ్స్, మనోజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మారుతి శర్మ, నగర అధ్యక్షుడు కొరకంచి రవి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రాజ్ కుమార్, సీనియర్ నాయకులు, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో పదార్థాలతోనే టూత్‌పేస్ట్...

మన ఆరోగ్యాన్ని కాపాడడంలో నోటి శుభ్రత కూడా చాలా ముఖ్యం. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవాలంటే మంచి టూత్‌పేస్టు ఎంచుకోవాలి. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న టూత్‌పేస్టులన్నీ కూడా కెమికల్స్‌తో తయారైనవే. అలాంటి వాటి బదులు ఇంట్లోనే సహజ పదార్థాలతో టూత్‌పేస్టుని తయారు చేసుకోవచ్చు. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ముందు రోజుల్లో.. ఇదివరకటి రోజుల్లో చాలా మంది నోటిని క్లీన్ చేసేందుకు వేప పుల్లలు, బొగ్గుపొడి, ఇతర పదార్థాలు వాడే వారు. అవి రాను రాను కష్టంగా ఉండేది. ఆ తర్వాత ఈజీగా దొరికే టూత్‌పేస్టులకి అలవాటు పడ్డాం. కానీ, ఇప్పుడు చాలా పేస్టులు కెమికల్స్‌తో తయారవుతున్నాయి.

కెమికల్స్ టూత్‌పేస్టుతో.. మనం ప్రతిరోజూ వాడే టూత్‌పేస్టుల్లో చాలా కెమికల్స్ ఉంటున్నాయి. ఇవి నీటి ద్వారా కడుపులోకి వెళ్ళి ఎన్నో ఆరోగ్య సమస్యలకి కారణమవుతున్నాయి. ఈ విషయం తెలియకుండానే మనం టూత్‌పేస్టుని వాడుతున్నాం.

వచ్చే సమస్యలు.. మనం మార్కెట్లో కొనుక్కుని వాడే టూత్‌పేస్టుల్లో కెమికల్స్‌తో పాటు ఓ రకమైన తీపి పదార్థం ఉంటుంది. వీటి వల్ల అవి తియ్యగా ఉంటాయి. అయితే, వీటిని వాడడం వల్ల దంత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. దంతక్షయం, పళ్ళ సమస్యలు, చిగుళ్ళ సమస్యలన్నీ వస్తాయి. ఈ పేస్టు పిల్లలకి, పెద్దలకి ఎవరికీ మంచిది కాదని గుర్తుపెట్టుకోండి.మనమే ఇంట్లోనే ఏంచక్కా టూత్‌పేస్టుని వాడుకోవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.





టూత్‌పేస్టు తయారీకి కావాల్సిన పదార్థాలు.. బేకింగ్ సోడా 4 టేబుల్ స్పూన్లు, కొబ్బరి నూనె 2 టేబుల్ స్పూన్లు, 10 నుండి 15 చుక్కల మింట్ ఆయిల్, ఉప్పు కొద్దిగా తయారు చేయడం ఎలా.. కంటెయినర్ తీసుకుని ఉప్పు, బేకింగ్ సోడా కలపాలి. అందులోనే 2 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె కలపండి. కొబ్బరినూనె ఉప్పు, బేకింగ్ సోడా రెండు పేస్టులా అయ్యేలా చేస్తుంది. ఇవి నేచురల్ యాంటీ బ్యాక్టీరయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. తాజాదనం కోసం 10 నుండి 15 చుక్కల పిప్పరమెంట్ ఎసెన్షియల్ వేసి బాగా కలపండి. ఇంకేం పేస్టు సిద్ధమైనట్లే. అయితే, ఇది వాడే ముందుగా మీ డాక్టర్‌ని కలవండి. ఆ తర్వాతే ఈ నేచురల్ టూత్ పేస్టు వాడండి.

# మీ పిల్లలకు ఏడాదిన్నర దాటిందా..



చిన్నారుల వయస్సు పెరుగుతున్న కొద్దీ.. వారి పోషక, ఆహార అవసరాలు కూడా పెరుగుతుంటాయి. పిల్లల అభివృద్ధికి, పెరుగుదలకు ప్రతి నెలా వారి ఆహారంలో అందించాల్సిన పోషకాలనూ పెంచుతూ ఉంటాయి. పిల్లలు పెరిగేకొద్దీ వారి అభిరుచులు, ఆహార ప్రాధాన్యతలు మారుతూ ఉంటాయి. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలు రోజు మొత్తం ఆడుకుంటూ, అటూ ఇటూ తిరుగుతూనే ఉంటారు. వీళ్లు రోజంతా యాక్టివ్‌గా, ఉత్సాహంగా ఉండటానికి వారికి అవసరమైన పోషకాలను అందిస్తూ ఉండాలి. మీ చిన్నారికి ఏడాడిన్నర కంటే ఎక్కువ వయస్సు ఉంటే.. వారి డైట్‌లో ఎలాంటి ఆహారాన్ని చేర్చాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఈ వయస్సులోని పిల్లలు దాదాపు అన్న ఆహారాలను తినవచ్చు. మీ బిడ్డ ఆరోగ్యంగా, శక్తివంతంగా ఉండటానికి రోజుకు మూడు పూట్ల భోజనం, రెండు సార్లు హెల్తీ బ్రేక్‌ఫాస్ట్, స్నాక్స్ ఇవ్వవచ్చు.

**చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని మెరుగుపరుస్తాయి, అనారోగ్యాలు దరిచేరకుండా రక్షిస్తాయి.**



పాల ఉత్పత్తులు.. ఏడాదిన్నర వయస్సు ఉన్న పిల్లలకు.. వారి డైట్‌లో పాలు, పెరుగు, జున్ను, పాశ్చరైజ్డ్ చీజ్ వంటి ఏదైనా పాల ఉత్పత్తులను రోజూ ఇవ్వాలని నిపుణులు చెబుతున్నారు. రోజుకు రెండు సర్వింగ్స్‌లో ఇవి వారికి అందిచవ్చని అంటున్నారు. మీరు వారికి హెల్తీగా, టేస్టీగా పాలు ఇవ్వడానికి మిల్క్ షేక్స్, స్ట్రాబెర్రీ షేక్, అంజీర్ మిల్క్ షేక్, ఆప్రికాట్ క్రీమ్ వంటివి పెట్టండి. వీటిని తినిపించిన తర్వాత పిల్లలలో ఏవైనా అలెర్జీ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వారికి ఇవి పెట్టడం మానేయండి. అమెరికన్ కాలేజ్ ఆఫ్ అలర్జీ, ఆస్తమా ఇమ్యునాలజీ ప్రకారం, మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో దాదాపు రెండు, మూడు శాతం మందిలో పాల అంటే అలెర్జీ ఉంటుంది.

తృణధాన్యాలు పెట్టండి.. ఏడాదిన్నర పిల్లలకు రోజుకు కనీసం 90 గ్రాముల తృణధాన్యాలను ఆహారంలో చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు. చక్కెర తక్కువగా ఉండే, ఫైబర్ ఎక్కువగా ఉండే తృణధాన్యాలను వారి డైట్‌లో చేర్చండి. ఓట్స్, రాగి, సజ్జలు, బియ్యంను వారికి ఆహారంగా ఇవ్వవచ్చు.





ప్రొటీన్.. ఏడాదిన్నర వయస్సు దాటిన పిల్లలకు వారి డైట్‌లో ప్రొటీన్ ఎక్కువగా చేర్చాలని నిపుణులు అంటున్నారు. ప్రొటీన్ చిన్నారుల ఎదుగుదలకు సహాయపడుతుంది. మీ చిన్నారులకు పౌల్ట్రీ, సీఫుడ్, బీన్స్, బఠానీలు, సోయా ఉత్పత్తులు, విత్తనాలు, నట్స్ చేర్చండి.

పండ్లు, కూరగాయలు.. మీ చిన్నారికి ప్రతిరోజూ కనీసం 1 కప్పు పండ్లు, 1 కప్పు కూరగాయలు పెట్టాలి. పండ్లు, కూరగాయలో మినరల్స్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని

# బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు కోసం బ్రీథింగ్ వర్కౌట్స్ చాలా హెల్ప్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల దృష్టిని మెరుగుపరచడమే కాకుండా, ఏకాగ్రతను కూడా పెంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచి బరువుని తగ్గించడంలో మీకు సాయపడే బ్రీథింగ్ వర్కౌట్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో వాటి వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

కపాలభాతి.. కపాలభాతి చేయడం వల్ల చాలా మంచి బెనిఫిట్స్ ఉన్నాయి. వీటిని చేయడం వల్ల మంచి పాజిటీవ్ రిజల్ట్స్ ఉంటాయి. జీర్ణ క్రియ పెరిగి జీర్ణ సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

నాడి శోధన.. శరీర కుడి, ఎడమ వైపులా బ్యాలెన్స్ చేయడంలో ఈ బ్రీథింగ్ వర్కౌట్ హెల్ప్ చేస్తుంది. బాడీని క్లెన్స్ చేస్తుంది. జీర్ణక్రియని ప్రేరేపించి కణాలకు ఆక్సిజన్ అందించి శరీరాన్ని పునరుద్ధరిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

భస్త్రికా ప్రాణాయామం.. బాడీ సెల్యూలార్ స్థాయిలో జీవక్రియను పెంచే శక్తివంతమైన బ్రీథింగ్ వర్కౌట్. ఇది వేడిని ఉత్పత్తి చేస్తుంది. శరీర శక్తిమార్గాలను తెరుస్తుంది. దీని వల్ల స్టబర్న్ ఫ్యాట్ కూడా కరుగుతుంది. దీని వల్ల మీ బాడీ, బ్రెయిన్‌కి ఎనర్జీ అందుతుంది.

అగ్నిసార క్రియ.. ఈ బ్రీథింగ్ వర్కౌట్ చేయడం వల్ల ఉదర కండరాలని బలపరుస్తుంది. ఇది జీర్ణ రుగ్మతలను తగ్గించడంలో సాయపడుతుంది. పొత్తికడుపులో వేడి అగ్నిని ఉత్పత్తి చేయడం ద్వారా పొత్తికడుపులో అదనపు కొవ్వుని బర్న్ చేస్తుంది. ఇది బాడీలో ఆక్సిజన్ ప్రవహాన్ని పెంచి జీవశక్తిని పెంచుతుంది.



ముందుగా నెమ్మదిగా ఊపిరి పీల్చుకుని నోరు మూయాలి. గొంతులో మెల్లిగా హమ్మింగ్ చేయాలి. మీ వేళ్ళలో ఈ ధ్వని యొక్క కంపనాలు అనుభూతి చెందడానికి ప్రయత్నించండి. ఇది జీవక్రియని మెరుగుపరుస్తుంది. దీని వల్ల బాడీ ఫిట్‌గా మారుతుంది.

# పొట్టలో గడబిడే..!





వర్షాకాలంలో ప్రకృతి.. వర్షపు చినుకులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షం కురిస్తే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సీజన్‌లో టేస్టీ.. టేస్టీ.. ఫుడ్ తినాలనే కోరికలు ఎక్కువగా ఉంటాయి. అయితే, వర్షాకాలం ఆనందాన్నే కాదు.. రోగాలనూ వెంట తీసుకొస్తుంది. ఈ సీజన్‌లో అనారోగ్యాలు, అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదలకు అనువుగా ఉండే కాలం. ఇది మనం తీసుకునే ఆహార పదార్థాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. తేమ పెరగడం వల్ల, రోజూ తినే పండ్లు, కూరగాయలపైనా.. బ్యాక్టీరియా పెరుగుతూ ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది, జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. వర్షాకాలం మీరు ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలో ప్రముఖ ఆయు ర్వేద వైద్యులు కపిల్ త్యాగీ మనకు వివరించారు.

అరటిపండ్లు.. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లను ఏ సీజన్‌లోనైనా తినవచ్చు, కానీ మీరు అరటిపండ్లను సాయంత్రం, రాత్రి పూట, ఖాళీ కడుపుతో తింటే మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో అజీర్ణం, దగ్గు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట అరటిపండ్లను తినకపోవడమే మంచిది. ఇది శరీరంలో కఫా దోషాన్ని తీవ్రం చేస్తుంది. శ్లేష్మం పెంచుతుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. వర్షాకాలంలో అరటిపండు తినాలంటే.. ఉదయం పూట తినండి.



వంకాయ.. వంకాయలు బర్నింగ్ సెన్సేషన్, గ్యాస్ సమస్యను కూడా పెంచుతాయి, కాబట్టి వర్షాకాలంలో వంకాయలో కీటకాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పొరపాటున మీరు వంకాయలతో పాటు ఈ కీటకాలను తింటే.. మీకు వాంతులు, దురద, అలెర్జీ, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంది. వంకాయలో ఆల్కలాయిడ్ ఉంటుంది. వర్షాకాలంలో దాని ఆమ్ల స్థాయి గణనీయంగా పెరుగుతుంది. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది.



టమాటా, అల్లం.. వర్షాకాలంలో టమాటా ఎక్కువగా తింటే.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే, దీనిలో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, అల్లం కూడా తక్కువగా తీసుకోవాలి. ఇది కడుపులో గ్యాస్, చికాకును పెంచుతుంది.

ఆకు కూరలు.. వర్షాకాలం పాలకూర, బచ్చలికూర వంటి ఆకు కూరలు తినే ముందు జాగ్రత్త వహించాలి. అధిక తేమ కారణంగా.. ఈ ఆకులపై బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. వీటిని సరిగ్గా శుభ్రం చేయకుండా తీసుకుంటే.. జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. ఇవి వండే ముందు నీటితో బాగా శుభ్రం చేయండి.

క్రూసిఫెరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కుటుంబానికి చెందిన కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. అయితే, వర్షాకాలంలో తక్కువగా తీసుకుంటేనే మంచిది. ఈ కూరగాయలలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుం టుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది.

బెర్రీలు.. వర్షాకాలం స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ వంటి బెర్రీలలో ఫంగస్ గ్రోత్ ఎక్కువగా ఉంటుంది. కలుషితమైన బెర్రీలు తింటే జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

# మాడిన గిన్నెలని వీటితో తోమితే...

మనం సాధారణంగా వంట చేసినప్పుడు కొన్ని కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. వీటిని క్లీన్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి వాటిని ఈజీగా ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. గిన్నెలు తోమడం కష్టంగా ఫీల్ అవుతుంటారు చాలా మంది. అయితే, ఇవి ఎక్కువగా మాడిపోయి జిడ్డుగా ఉంటే వాటిని తోమడం మంటే మరీ చిరాగ్గా ఉంటుంది. కానీ, మన వంటగదిలోని కొన్ని చిట్కాలు పాటిస్తే సమస్యని దూరం చేస్తుంది.

నిమ్మరసం.. నిమ్మరసం కూడా మరకల్ని క్లీన్ చేయడంలో చాలా బాగా పనిచేస్తుంది. మరకలు ఉన్న పాత్రలకి నిమ్మరసం రుద్దండి. అలానే కాసేపు నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో వాటిని క్లీన్ చేయండి. చూడండి మీ గిన్నెలు తళతళ మెరుస్తాయి.



టామాటో సాస్.. ఇక స్టీల్ పాన్స్‌ని క్లీన్ చేయడంలో టమాటో సాస్ బాగా పనిచేస్తుంది. ఓ చెంచా టమాట కెచప తీసుకుని మురికిగా ఉన్న బౌల్స్‌కి రుద్ది రాత్రంతా అలానే ఉంచండి. ఇందులోని యాసిడ్ మొండి మరకలని క్లీన్ చేస్తుంది.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలతో కూడా గిన్నెల్ని క్లీన్ చేయొచ్చు. ఇందుకోసం ఉల్లిపాయ తొక్కల్ని నీటిలో వేసి మరిగించి 20 నుంచి 30 నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత ఈ నీరు పోసి డిష్ సోప్‌తో రుద్ది క్లీన్ చేయాలి.






వెనిగర్.. ఇక గిన్నెల్లో మురికిని క్లీన్ చేయడంలో వెనిగర్ చక్కగా పనిచేస్తుంది. ఓ కప్పు వెనిగర్ తీసుకుండి. దానిని పాన్‌లో వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే డిష్‌ని సబ్బుతో క్లీన్ చేయండి. దీని వల్ల సమస్య తగ్గుతుంది.




ఉప్పు, బేకింగ్ సోడా.. ఉప్పు, బేకింగ్ సోడాలని చక్కని క్లీనింగ్ ఏజెంట్ అని చెప్పొచ్చు. వీటిని వాడడం వల్ల మరకలు తగ్గుతాయి. వంట సోడా గిన్నెలపై ఉన్న మరకలని క్లీన్ చేస్తుంది. ఈ బేకింగ్ సోడాని నీటితో కలిపి పేస్టులా చేయాలి. తర్వాత పాన్‌ని ఈ పేస్ట్‌తో రుద్ది కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి.



కార్బోనేటెడ్ డ్రింక్స్.. చాలా మంది కూల్‌డ్రింక్స్‌ని తాగుతుంటారు. కానీ, వీటిని క్లీనింగ్ సెక్షన్‌లోనూ వాడొచ్చు. వీటిని మాడిపోయిన గిన్నెల్లో పోసి బాగా ఉడికించాలి. ఉడికిన తర్వాత దించి డిష్ వాష్ స్క్రబ్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల కచ్చితంగా మాడిపోయిన గిన్నెలు చక్కగా క్లీన్ అవుతాయి.

# ప్రైస్ బ్యాండ్ ఖరారు..



దిగ్గజ ఫైనాన్షియల్ సంస్థ ముత్తూట్ మైక్రో ఫిన్ కార్ప్ ఐపీఓ వచ్చే వారమే ప్రారంభం కానుంది. ఈ క్రమంలో షేర్ల ప్రైస్ బ్యాంక్ ఖరారు చేసింది కంపెనీ. ఒక్కో షేరు ధరల శ్రేణి రూ.277- 291 మధ్య నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి.

ప్రముఖ ఫైనాన్స్ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ వచ్చే వారమే అందుబాటులోకి రానుంది. ఈ క్రమంలోనే ఐపీఓ షేర్ల ప్రైస్ బ్యాండ్ ఖరారు చేసింది ముత్తూట్ సంస్థ. రూ. 10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ. 277- 291 మధ్య ధరల శ్రేణి ఉండనుందని తెలిపింది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 18వ తేదీ సోమవారం రోజున ప్రారంభమై డిసెంబర్ 20వ తేదీ బుధవారంతో ముగుస్తుంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ కోసం యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయింపు డిసెంబర్ 15న జరగనుంది.

ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ ఫ్లోర్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 27.70 రెట్లు అధికం. క్యాప్ ధర ఈక్విటీ షేర్ల ఫేస్ వాల్యూ కంటే 29.10 రెట్లు ఎక్కువ ఉంది. 2023 ఆర్థిక ఏడాదిలో డిల్యూటెడ్ ఈపీఎస్ ఆధారంగా ప్రైస్-టు-ఎర్నింగ్స్ రేషియో హయ్యర్ ఎండ్ 24.96 రెట్లు ఎక్కువగా ఉంది. ప్రైస్ బ్యాండ్ దిగువ ముగింపులో 23.76 రెట్లు ఎక్కువ. ముత్తూట్ మైక్రోఫన్ ఐపీఓ లాట్ లో మొత్తం 51 ఈక్విటీ షేర్లు ఉంటాయి. అంటే కనీసం 51 షేర్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

డిసెంబర్ 26న లిస్టింగ్? ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పబ్లిక్ ఇష్యూలో 50 శాతం కంటే ఎక్కువ షేర్లను క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం కంటే తక్కువ కాకుండా, రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 35 శాతం కంటే తక్కువ కాకుండా రిజర్వ్ చేసింది. ఉద్యోగి రిజర్వేషన్ పోర్షన్‌లో వేలం వేసిన అర్హులైన ఉద్యోగులకు ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ. 14 తగ్గింపు అందిస్తోంది. ఐపీఓ షేర్ల కేటాయింపు డిసెంబర్ 21వ తేదీ గురువారం ఉండనుంది. డిసెంబర్ 22న రీఫండ్ ప్రారంభమవుతుంది. రిఫండ్ తర్వాత అదే రోజున షేర్ హోల్డర్ల డీమ్యాట్ ఖాతాలో షేర్లు జమవుతాయి. ముత్తూట్ ఐపీఓ షేర్లు డిసెంబర్ 26న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ అయ్యే అవకాశం ఉంది.

ముత్తూట్ మైక్రోఫిన్ వివరాలు

ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ రూ. 760 కోట్లు సమీకరించనుంది. తాజా షేర్ల ఇష్యూ, ప్రమోటర్, ఇతరుల ద్వారా రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూ. 200 కోట్ల వరకు ఉంటుంది. ప్రాస్పెక్టస్ రెడ్ హెర్రింగ్ ప్రకారం ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఐపీఓ పరిమాణం మొత్తంగా రూ. 960 కోట్లు. ఈ ఇష్యూ ద్వారా వచ్చే నికర ఆదాయాన్ని ఉపయోగించి భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి కంపెనీ తన మూలధనాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ముత్తూట్ మైక్రోఫిన్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర బుధవారం ట్రేడింగ్ లో రూ. 130 గా ఉంది. ఐపీఓ షేరు ధర రూ. 130 ప్రీమియంతో లిస్ట్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకుంటే ముత్తూట్ మైక్రోఫిన్ షేరు రూ. 421 వద్ద లిస్ట్ అయ్యే అవకాశముంది.

# మీ బ్యాంక్ ఖాతాకు నామినీ పేరు ఇచ్చారా?

మీకు బ్యాంకు ఖాతా ఉందా? అయితే వెంటనే మీరు నామినీ పేరు యాడ్ చేసుకోవడం మంచిది. బ్యాంకులు సైతం దీనిపై అవగాహన కల్పిస్తున్నాయి. అయితే బ్యాంక్ అకౌంట్‌కి నామినీ ఎందుకు అవసరం? నామినీ పేరు చేర్చకపోతే ఎలాంటి నష్టాలు ఉంటాయి? ఖాతాదారుడి వారసులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలన్నా బ్యాంక్ అకౌంట్ అనేది కీలకం. వచ్చే ఆదాయం, చేసే ఖర్చులు.. అన్నిటికీ పొదుపు ఖాతా అవసరమే. ఉద్యోగుల జీతం, పెన్షనర్ల పింఛను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అన్నీ పొదుపు ఖాతాకే చేరతాయి. ఈ రోజుల్లో ప్రతీ ఒక్కరికీ సేవింగ్స్ అకౌంట్ ఉండడం అవసరం. అలాగే అంతే ముఖ్యంగా నామినీని యాడ్ చేయడం అవసరమే అంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి నామినీ ఎందుకు అవసరం? చేయకపోతే ఏమవుతుంది? ఎలాంటి నష్టాలు ఉంటాయి అనే విషయాలను తెలుసుకుందాం.

నామినీని ఎందుకు నియమిస్తారు? ఖాతాదారుడు అనుకోకుండా మరణిస్తే ఖాతాలోని డబ్బులను ఎవరికి అందజేయాలో తెలియజేయడమే నామినేషన్. బ్యాంక్ అకౌంట్ కు నామినీని జత చేసినట్లయితే ఎలాంటి కోర్టు ఆర్డర్, వారసత్వ ధ్రువీకరణ పత్రం (లీగర్ హెయిర్ సర్టిఫికేట్) లేదా అడ్మినిస్ట్రేషన్ లెటర్ వంటివి అవసరం లేకుండా ఖాతాలోని నిధులను ఖాతాదారుడు నామినీగా నియమించిన వ్యక్తికి బదిలీ చేస్తాయి. ఒక వేళ ఖాతాదురుడు నామినీ నియమించకుండానే మరణిస్తే చట్టబద్ధమైన వారసులు కోర్టు నుంచి





వారసత్వ ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఖాతాలోని డబ్బులను కుటుంబ సభ్యులు కూడా తీసుకోవడం సాధ్యం కాదు. వారసత్వ ధ్రువీకరణ పత్రానికి ఎంత ఖర్చు చేయాల్సి వస్తుంది? ఖాతాదారుడు నామినీ యాడ్ చేయని సందర్భంలో అకౌంట్‌లోని డబ్బులు తీసుకునేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కోర్టు నుంచి లీగల్ హెయిర్ సర్టిఫికేట్ తెచ్చుకోవాలి. ఇందుకు చాలా ఖర్చు చేయాల్సి రావచ్చు. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ పొందడం, అఫిడవిట్లు సమర్పించడం, దిన పత్రికల్లో నోటీసులు పబ్లిష్ చేయించడం వంటివి చేయాలి. వివాదస్పద కేసుల్లో ప్రొబేట్ పొందేందుకు రూ. 8 వేల నుంచి రూ. 12 వేల వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు. కచ్చితంగా లీగల్ ధ్రువీకరణ పత్రం కావాల్సి వచ్చిన సందర్భంలో ఆ ఖర్చు రూ. 50 వేల వరకు చేరే అవకాశమూ ఉంటుంది. అలాగే ఆస్తులు విలువ పై 4 శాతం కోర్టు ఫీజులుగా చెల్లించాల్సి వస్తుంది.

నామినీగా ఎవరిని నియమించాలి?

చాలా సందర్భాల్లో ఖాతాదారుని చట్టపరమైన వారసుడినే నామినీగా నియమిస్తారు. అయితే, ఇది అన్ని సందర్భాలలో ఒకేలా ఉండకపోవచ్చు. నామినీ, ఖాతాదారుని నిధులకు ట్రస్టీగా మాత్రమే వ్యవహరిస్తారు. చట్టబద్ధమైన వారసులు వాటిని చట్టబద్ధంగా క్లెయిమ్ చేసే వరకు ఆ నిధులకు అతను లేదా ఆమె సంరక్షకుడుగా ఉంటారు. అందుచేత చట్టబద్ధమైన వారసులనే నామినీగా నియమించాల్సి ఉంటుంది.

# ఏడాది తిరగకముందే రెట్టింపు లాభాలు..

భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఇటీవలి కాలంలో రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. సెన్సెక్స్ 70 వేల మార్కును కూడా తాకింది. అయితే ఇప్పుడు మాత్రం వరుసగా రెండు సెషన్లలో ఒడుదొడుకులకు లోనయ్యా యి. అయినా కొన్ని స్టాక్స్ ఈ సమయం లోనూ మంచి రిటర్న్స్ ఇస్తుండటం విశేషం. స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? మార్కెట్లపై మంచి అవగాహన ఉన్నప్పుడు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెట్టడం ఉత్తమమైన మార్గం. స్టాక్ మార్కెట్లలో రిస్క్ ఉంటుంది. రిస్క్‌కు లోబడే పెట్టుబడులు పెడుతుండాలి. అవగాహన లేకుండా ఏదో తొందరలో ఇన్వెస్ట్ చేస్తే మాత్రం పెద్ద మొత్తంలో మోసపోయే ప్రమాదం ఉంటుంది. దీనిని గుర్తుంచుకోవా లి. ఇటీవలి కాలంలో స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరుతున్న క్రమంలో కొత్తగా ఇన్వెస్ట్ చేసే వారి సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో డీమ్యాట్ అకౌంట్లు విరివిగా తెరుస్తున్నారు. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చిందనే చెప్పాలి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ రికార్డు గరిష్టాలకు చేరాయి. ఈ డిసెంబర్ నెలలో తొలి వారంలో వరుసగా పెరుగుకుంటూ సెన్సెక్స్ ఒక దశలో 70 వేల మార్కును, నిఫ్టీ 21 వేల మార్కును కూడా అధిగమించింది. అయితే ఇప్పుడు 2 రోజుల వ్యవధిలో నష్టపోతున్నాయి. అయినా ఈ నష్టాలతో సంబంధం లేకుండా ఒక స్టాక్ దూసుకెళ్తోంది.





అదే ఆన్మోల్ ఇండియా లిమిటెడ్. ఈ స్టాక్ ఇవాళ మార్కెట్లు నష్టపోతున్నప్పటికీ లాభాల్లో ఉంది. షార్ట్ టర్మ్‌లో మంచి లాభాలు అందించింది. 6 నెలల్లో 30 శాతానికిపైగా రిటర్న్స్ అందించిన ఈ షేరు ఈ ఏడాదిలో ఇప్పటి వరకు చూసుకుంటే ఏకంగా 115 శాతం పెరిగింది. అంటే ఈ సంవత్సరం ఆరంభంలో ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే ఇప్పుడు వారి సంపద ఏకంగా రూ. 2.15 లక్షలకు చేరేది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 365.10 కోట్లుగా ఉంది. ప్రస్తుతం రూ. 64.15 దగ్గర ఈ స్టాక్ ధర ఉంది. 52 వారాల గరిష్ట విలువ రూ. 66 కాగా.. కనిష్ట విలువ రూ. 26.88గా ఉంది. 2023లో ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఆన్మోల్ షేరు ఒకటిగా చెప్పొచ్చు. ఈ కోల్ అండ్ మెటలర్జికల్ కోక్ సప్లయర్ అండ్ ఇంపోర్టర్ కంపెనీ స్టాక్ ఈ క్రమంలో ఏడాది వ్యవధిలోనే రూ. 30 నుంచి రూ. 64.25కు చేరింది. ఇప్పుడు ఈ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లనున్నట్లు అంచనాలు ఉన్నాయి. లాంగ్ టర్మ్‌లో ఈ షేరు ధర రూ. 87కు చేరొచ్చని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. అంటే ప్రస్తుత ధరతో పోలిస్తే మరో 35 శాతం ఎగబాకు తుందని అంచనా వేస్తున్నారు నిపుణులు. అయితే మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌కు లోబడి ఉంటాయి కాబట్టి.. ఇన్వెస్ట్ చేసేముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

# ఐటీఆర్ డెడ్‌లైన్ మిస్సయ్యారా?

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అంటే 2022-23 ఆర్థిక సంవత్సరం లేదా 2023-24 మదింపు సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసేందుకు జులై 31తోనే గడువు ముగిసిందన్న సంగతి తెలిసిందే. అయితే అప్పటిలోగా రిటర్న్ చాలా మంది సమర్పించలేకపోయారు. దీనికి చాలా కారణాలే ఉన్నాయి. అయితే దీని గురించి చింతించాల్సిన పని లేదు. ఇప్పటికీ ఐటీ రిటర్న్ దాఖలు చేయొచ్చు. దీనిని ఆలస్య రుసుముల కింద పరిగణించి ఫైన్ విధిస్తారు. దీనినే బిలేటెడ్ ఐటీఆర్ అని పిలుస్తారు. ఇన్‌కం టాక్స్ చట్టంలోని 234కింద ఈ లేట్ ఫీ చెల్లించాల్సి ఉంటుంది. కింద ఆలస్య రుసుం చెల్లించి డిసెంబర్ 31 వరకు రిటర్న్ దాఖలు చేసేందుకు ఆదాయపు పన్ను విభాగం వెసులుబాటు కల్పిస్తుంది. వార్షిక ఆదాయం రూ. 5 లక్షల లోపు ఉన్న వారు రూ.1000, రూ. 5 లక్షల కంటే ఎక్కువ ఉన్న వారు రూ. 5 వేలు చెల్లించాలి. ఒకవేళ పన్ను చెల్లించాల్సి ఉంటే.. అదనంగా నెలకు ఒక శాతం వడ్డీ వసూలు చేస్తారు. దీర్ఘకాలిక మూలధన నష్టాలు ఉన్నవారు.. వీటిని వచ్చే ఏడాదికి బదిలీ చేసుకునే వీలు ఉండదు. టాక్స్ పరిధిలోకి రాని వారు ఎలాంటి రుసుములూ లేకుండా రిటర్న్ దాఖలు చేయొచ్చు. లేట్‌గా ఐటీఆర్ దాఖలుకు ముందే ఆలస్య రుసుం చెల్లించాల్సి ఉంటుంది. చలాన్ నంబర్ 280ని ఉపయోగించి పేమెంట్ చేయాలి. బ్యాంకులో కూడా ఆలస్య రుసుము చెల్లించొచ్చు. 2017-18 ఆర్థిక సంవత్సరం నుంచి ఆలస్య రుసుము ప్రవేశపెట్టారు. జులై 31- డిసెంబర్ 31 మధ్య అయితే రూ. 5 వేలు, తర్వాత మార్చి 31 వరకు రూ .10 వేలు జరిమానాతో లేట్ ఐటీఆర్ సమర్పించేందుకు అప్పట్లో అవకాశం ఇచ్చేవారు. 2021 బడ్జెట్ 2021లో ఈ రూల్ మారుస్తూ సెక్షన్ 234 లో సవరణలు చేశారు.

# ఇజ్రాయేల్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..

గత రెండు నెలలుగా గాజాలో ఇజ్రాయేల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటి వరకూ 18 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. బాంబు దాడులతో కూలిన భవనాల శిథిలాల కిందే మరెంతో మంది చిక్కుకుపోయారు. వారి ఆచూకీ తెలియడం లేదు. మొత్తం 23 లక్షల మంది గాజా వాసుల్లో 80 శాతం ఇళ్లను వదిలేసి ప్రాణ భయంతో వలస వెళ్లారు. ఆరోగ్య, ఆహార వ్యవస్థలు కుప్పకూలాయి. ఇజ్రాయేల్ విచక్షణారహితంగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకూ దాడులను కొనసాగించింది. ఇజ్రాయేల్-హమాస్ మధ్య రెండు నెలలుగా సాగుతోన్న యుద్ధం విషయంలో అమెరికా స్వరం మారింది. ఆ దేశ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహును.. అగ్రరాజ్యాధినేత జో బైడెన్ కఠిన పదజాలంతో హెచ్చరించారు. ఇజ్రాయేల్‌కు ప్రస్తుతం అమెరికా, ఐరోపా సమాఖ్య సహా అంతర్జాతీయంగా మద్దతు ఉందని.. కానీ, క్రమంగా దానిని కోల్పోవడం మొదలైందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా, గాజాలో విచక్షణా రహితంగా చేస్తున్న దాడులే దీనికి ప్రధాన కారణమని బైడెన్ పేర్కొన్నారు. అమెరికా రాజధాని నగరం వాషింగ్టన్ డీసీలో జరిగిన ఓ కార్యక్రమంలో బైడెన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీర్ఘకాలిక పరిష్కారానికి నెతన్యాహు ప్రభుత్వం అడ్డుపుల్ల వేస్తోందని ఆయన



విమర్శించారు. అక్టోబరు 7 నాటి క్రూరత్వానికి ప్రతిస్పందనగా ఇజ్రాయేల్‌కు మద్దతు ఇవ్వాల్సిన అవసరాన్ని ఆయన పునరుద్ఘాటించారు. అయినప్పటికీ, అమాయక పాలస్తీనియన్లను రక్షించడం ప్రాముఖ్యతను కూడా బైడెన్ నొక్కి చెప్పారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మిత్రరాజ్యాల చర్యలతో ప్రస్తుత పరిస్థితిని నెతన్యాహు పోల్చడంపై బైడెన్ కౌంటర్ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడుతూ యుద్ధం తర్వాత అంతర్జాతీయ సంస్థలు మళ్లీ అలా జరగకుండా చూసేందుకు ఏర్పాటు చేశాయన్నా రు. 9/11 దాడుల తర్వాత అమెరికా గతంలో చేసిన తప్పులను కూడా అతను అంగీకరించారు. "నెతన్యాహు నాకు మంచి మిత్రుడు.. కానీ, ప్రభుత్వంతో సహా ఆయన మారాల్సిన అవసరం ఉంది.. ఆయన ఓ నిర్ణయం తీసుకోవడాన్ని అక్కడి ప్రస్తుత అతివాద సంకీర్ణ ప్రభుత్వం కఠినంగా మార్చేసింది.. కొన్ని అంశాలను బీబీ (నెతన్యాహు నిక్‌నేమ్) అర్థం చేసుకొంటాడని నేను భావిస్తున్నాను. కానీ, ఆయన క్యాబినెట్, జాతీయ భద్రత మంత్రి బెన్ గ్విర్ ఎంత వరకు అర్థం చేసుకొంటారో చెప్పలేను.. ఆయనతో ఇప్పటికే పలు మార్లు మాట్లాడాను. ఇజ్రాయేల్ రక్షణ బాధ్యత అమెరికాతో ముడిపడి ఉంది. కానీ, ఆ దేశానికి ఐరోపా, ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు మద్దతు ఉంది.. కానీ, గాజాలో విచక్షణా రహిత బాంబింగ్ వల్ల ప్రస్తుతం వారు మద్దతు కోల్పోవ డం మొదలైంది' అని వ్యాఖ్యానించారు. అంతేకాదు, 9/11 దాడుల అనంతర పరిణామాల నుంచి ఇజ్రాయేల్ పెద్దగా పాఠాలు నేర్చుకోలేదని బైడెన్ అభిప్రాయపడ్డారు. తాజా వ్యాఖ్యలతో జో బైడెన్, నెతన్యాహు మధ్య అభిప్రాయ భేదాలు మరోసారి బయటపడ్డాయి. ఇదే సమయంలో అమెరికా ప్రతిపాదించిన యుద్ధానంతర ప్రణాళికను నెతన్యాహు తిరస్కరిం చారు. ముఖ్యంగా డెమొక్రటిక్ పార్టీకి విరాళాలు ఇచ్చే వారి నుంచి ఒత్తిడి పెరగడం బైడెన్ స్వరంలో మార్పునకు కారణమైంది. మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీ రెబల్స్ తరచూ తమ దేశ నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడంపై ఇజ్రాయేల్ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో అమెరికా చర్యలు తీసుకోక పోతే తామే రంగంలోకి దిగుతామని నెతన్యాహు హెచ్చరించారు.

# మాయమైన డైమండ్ రింగ్..

సాధారణంగా మనది చిన్న వస్తువు ఏదైనా పోతే చాలా బాధపడుతూ ఉంటాం. అదే ఖరీదైన వస్తువు పోతే పోలీసులకు కంప్లైంట్ ఇస్తాం. ఇక్కడ ఏకంగా రూ.6.7 కోట్ల విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. అది కూడా ఓ హోటల్‌లో.దీంతో ఆ డైమండ్ రింగ్ ఓనర్ బాధ వర్ణణాతీతం. ఇంతకీ ఈ ఘటన ఎక్కడ జరిగింది. అసలు ఆ రింగ్ ఎక్కడికిపోయింది. పర్యాటకులు, బిజినెస్‌మెన్‌లు దేశ విదేశాల్లో పర్యటనలు చేస్తూనే ఉంటారు. అక్కడ లగ్జరీ హోటల్‌ల లో బస చేస్తారు. అక్కడే తింటూ ఉంటారు. ఇదే విధంగా ఒక హై క్లాస్ హోటల్‌కు వెళ్లిన విదేశీ మహిళకు ఊహించని పరిణామం ఎదురైంది. ఆమె వద్ద ఉన్న అత్యంత విలువైన డైమండ్ రింగ్ కనిపించకుండా పోయింది. దీంతో ఆ విషయాన్ని హోటల్ యాజమాన్యా నికి ఫిర్యాదు చేయడంతో అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను వెతికారు. ఆ హోటల్‌లో మొత్తం అణువణువు గాలింపు చేపట్టారు. 75 వేల యూరోలు అంటే భారత కరెన్సీలో ఆ డైమండ్ రింగ్ ధర రూ. 6.7 కోట్ల పై మాటే. దీంతో ఆ మహిళకు గుండె ఝల్లుమంది. చివరికి అంతా కలిసి ఆ డైమండ్ రింగ్‌ను పట్టుకున్నారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది.

మలేషియాకు చెందిన ఓ పర్యాటకురాలు పారిస్‌లోని ఫస్ట్ అరోండిస్‌మెంట్‌లోని ప్రముఖ హోటల్ రిట్జ్‌కు వెళ్లారు. తన చేతికి ఉన్న డైమండ్ రింగ్‌ను అక్కడే ఉన్న టేబుల్‌పై పెట్టి భోజనం చేశారు. ఆ తర్వాత ఆమె ఆ ఉంగరాన్ని అక్కడే మర్చిపోయి బయటికి వెళ్లిపోయారు.

అనంతరం చేతికి ఉంగరం లేదని గుర్తించి వచ్చి చూడగా.. ఆ టేబుల్‌పై డైమండ్ రింగ్ కనిపించలేదు. దీంతో ఆమె హోటల్ యాజమాన్యానికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.



తన వద్ద ఉన్న 6.51 క్యారెట్ డైమండ్ రింగ్ పోయిందని చెప్పారు. దాని విలువ అక్షరాలా 75 వేల యూరోలు అని పేర్కొన్నారు. అంటే మన కరెన్సీలో రూ.6.7 కోట్లకు పైనే ఉంటుంది. అంత ఖరీదైన డైమండ్ రింగ్ కనిపించకపోవడంతో ఆ పర్యాటకురాలు శోకసంద్రంలో మునిగిపోయింది.

అయితేతన డైమండ్ రింగ్ కనిపించకుపోవడంతో ఆ పర్యాటకురాలు రిట్జ్ హోటల్ సిబ్బందిపైనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. హోటల్‌లో జరిగిన ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు దర్యాప్తు ప్రారంభిం చారు. రిట్జ్ హోటల్ భద్రతా సిబ్బంది కూడా ఆ డైమండ్ రింగ్ వెతికే పనిలో పడ్డారు. మొత్తం గాలింపు చేపట్టిన తర్వాత చివరికి వ్యాక్యూమ్ క్లీనర్‌లో ఆ డైమండ్ రింగ్‌ను గుర్తించారు. క్లీనింగ్ సమయంలో హౌస్ కీపర్ హోటల్ గదిని శుభ్రం చేస్తున్నప్పుడు.. ఈ డైమండ్ రింగ్ వ్యాక్యూమ్ క్లీనర్‌లోకి వెళ్లి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు తన ఖరీదైన డైమండ్ రింగ్ దొరకడంతో ఆ పర్యాటకురాలు సంతోషం వ్యక్తం చేశారు. తన డైమండ్ రింగ్‌ను వెతికి పెట్టినందుకు హోటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# సొరంగాల్లోనే హమాస్ దళాల జలసమాధి..

గాజాలో ఇజ్రాయేల్ మరణ మృదంగం మోగుతూనే ఉంది. వైమానిక, భూతల దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ప్రజల మధ్యే పోరు సాగుతుండటంతో మరణాల సంఖ్య అధికంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పౌర మరణాల్లేకుండా పోరు సాగించాలని ప్రపంచ దేశాలు సూచిస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచీ ఇప్పటి దాకా గాజాలో 18,000 మంది పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. మరోవైపు, హమాస్ స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది ఇజ్రాయేల్.

హమాస్ అంతమే లక్ష్యంగా గాజాపై గత రెండు నెలల నుంచి ఇజ్రాయేల్ సేనలు విరుచుకుపడుతున్నాయి. బందీల విడుదల కోసం వారం రోజుల పాటు కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో ఇజ్రాయేల్ మళ్లీ దాడులను షురూ చేసింది. హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం ఆరంభించింది. ఇందులో భాగంగా గాజా మెట్రోగా పిలిచే హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటిని పంపింగ్ చేస్తోంది. ఈ వ్యూహం ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని అమెరికా వర్గాలు వెల్లడించాయి.

సొరంగాల్లో పూర్తిగా నీరు నింపడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనావేస్తున్నారు. దీంతో హమాస్ దళాలు దాక్కున్న ఛాంబర్లు, బందీలను దాచిపెట్టిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కానీ, సముద్రపు నీరు కారణంగా గాజాలోని మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అయితే, దీనిపై ఇజ్రాయేల్ దళాలు తక్షణమే స్పందించడానికి నిరాకరించాయి. కాగా, ఈ సొరంగాలను ధ్వంసం చేయడానికి బంకర్ విధ్వంసక బాంబులు, రసాయనాల వినియోగం, శు నకాలను, రోబోలను, డ్రోన్లను పంపడం వంటి అప్షన్లను ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ పరిశీలించాయి. చివరకు సముద్రపు నీటిని పంపాలని నిర్ణయించారు. ఐడీఎఫ్ చీఫ్ హెర్జీ



హల్వీ మాట్లాడుతూ.. సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలను వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా స్ట్రిప్‌కు తరలించినట్లు వార్తలొస్తున్నాయి.

మరోవైపు, ఈ ప్లాన్‌ను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యతిరేకించారు. 'ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ, నేను దానిని ధ్రువీకరించలేను.. ప్రతి పౌరుడి మరణం విషాదమే. ఇజ్రాయేల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. ఇజ్రాయేల్ చర్యలతో అక్కడ భవనాల పునాదులకు సైతం ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం అక్కడి స్మగ్లింగ్ ముఠాలు, వ్యాపారులకు షరా మామూలే. 2015లో గాజా స్ట్రిప్-సినాయ్ ద్వీపకల్పం మధ్య సొరంగాలను మధ్యధరా సముద్ర జలాలను వదిలి ఈజిప్ట్ సైన్యం ధ్వంసం చేసింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని సొరంగాల్లోకి వదిలారు. అనంతరం ఈ సముద్రపు నీటిని చేపల పెంపకానికి వినియోగించారు. అప్పట్లో ఈ చర్యను అప్పట్లో పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. అంతేకాదు, ఆ ప్రాంతంలోని నేల, తాగునీటి వనరులు దెబ్బతిన్నాయనే ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక వెల్లడించారు. తాము ఇజ్రాయేల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు ఎల్-సిసి అప్పట్లో తెలిపారు. అక్టోబరు 7న హమాస్ ముష్కరులు ఇజ్రాయేల్‌లోకి చొరబడి.. మారణకాండకు తెగబడ్డారు. ఈ ఘటనతో ఇజ్రాయేల్ ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. గాజాలోని హమాస్ దళాల స్థావరాలను బాంబులతో నేలమట్టం చేస్తోంది.

# మర్డర్‌ను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ



గద్వాల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ మాజీ సర్పంచ్ కేసును పోలీసులు ఛేదించారు. ఇది హత్యగా ధృవీకరించారు. ఓ పక్కా ప్లాన్ ప్రకారం మాజీ సర్పంచ్‌ను మట్టుపెట్టారని గుర్తించారు. బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళు న్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా అనుమానించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది. కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశ్య పూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు. రూ.25లక్షల సుపారీ

కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు. నాలుగుసార్లు హత్యాయత్నం చేసినా.. పరిస్థితులు అనుకూలించలేదు. ఈ నెల 21న అదునుచూసి జాంపల్లి బస్టాండ్‌కు సమీపంలో చిన్నభీమ రాయుడు బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టారు. చనిపోయాడని నిర్ధరించుకునే వరకూ బైక్ సహా ఈడ్చుకెళ్లారు. బైక్ ముందు భాగంలో ఇరుక్కుపోవడంతో అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ కేసులో మిల్లు వీరన్న సహా 10మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

**విజయవాడ:** ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.

మూడు నెలల్లో జరగాల్సిన పక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు.

రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

న్యూఢిల్లీ భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్‌ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్



హైదరాబాద్: పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి - భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది.

అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది. నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది.పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే

అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు.

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

హైదరాబాద్: సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

## ఈవీఎంల తనిఖీపై ఫిర్యాదులందలేదు

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ఇతర రాష్ట్రాల్లోని ఉప ఎన్నికల్లో ఈవీఎం మెమొరీ, మైక్రో కంట్రోలర్ కాలినట్లు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎన్నికల సంఘం వెల్లడించింది. బిహార్?లోని 243, పలు రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు ఎవరూ ఈవీఎంలు తనిఖీ చేయాలని అడగలేదని తెలిపింది. "ఇటీవల జరిగిన బిహార్ శాసనసభ ఎన్నికలు 2025 ఎన్నికలు, 8 అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాలిపోయిన మెమరీ/మైక్రోకంట్రోలర్‌ను తనిఖీ చేయాలని ఏ అభ్యర్థి నుంచి దరఖాస్తు అందలేదు." అని ఈసీ పేర్కొంది.అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు %జుఎవీ%ల కాలిపోయిన మెమరీ/మైక్రోకంట్రోలర్ లెక్కింపు తర్వాత తనిఖీ, ధృవీకరణపై సవరించిన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (%వాశీూ%) జూన్ 17న జారీ చేసినట్లు %జుజ×% తెలిపింది. దీని ప్రకారం ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు పోలైన అభ్యర్థి తర్వాతి స్థానాల్లో ఉన్న నంబర్ 2 లేదా నంబర్ 3 అభ్యర్థులు ఫలితం ప్రకటించిన ఏడు రోజుల్లోపు %జుఎవీ%లను తనిఖీ చేయడానికి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఈసీ పలు విషయాలను తెలిపింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఐదు పోలింగ్ కేంద్రాల్లో (మొత్తం 1,215 పోలింగ్ కేంద్రాలు) %ఎవూాూ% స్లిప్‌లను లెక్కించామని, ఎక్కడా %జుఎవీ% లెక్కింపుతో వ్యత్యాసం రాలేదని వివరించింది. బిహార్?లోని 38 జిల్లాలో ఓటర్? జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన తర్వాత 12 గుర్తింపు పొందిన పార్టీలు లేదా ఓటర్ల నుంచి తొలగింపు, నమోదుపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని చెప్పింది. ఇంకా 2,616 మంది అభ్యర్థులు, 12 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల్లో ఎవరూ కూడా రీ పోలింగ్? నిర్వహించాలని కోరలేదని పేర్కొంది. బిహార్? ఎన్నికలు, వివిధ రాష్ట్రాల్లోని 8 ఉపఎన్నికలు నిర్వహించిన 72 గంటల్లోనే ఇందుకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచామని తెలిపింది. ఎన్నికల ముగిసిన ఐదు రోజుల్లోనే గణాంకాలతో సహా పూర్తి వివరాలను ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.

# కుంభకోణానికి ఆస్కారమే లేదు



హైదరాబాద్: ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని

చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు.

## శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

విశాఖపట్నం: నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులు తోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు.

# ఆకాశాన్ని అంటింది



'కేజీఎఫ్', 'కాంతార' చిత్రాలతో కన్నడ సినిమాలకి మంచి క్రేజ్ పెరిగింది. కన్నడ మేకర్స్ సినిమాను చుట్టేస్తారు అనే మాట ఈ రెండు చిత్రాలతో చెరిగిపోయింది. ఇప్పుడు అక్కడ కూడా భారీ బడ్జెట్, పాన్ ఇండియా చిత్రాలు తెరకెక్కుతున్నాయి. హీరోల పారితోషికాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. యశ్, రిషబ్ శెట్టి లాంటి స్టార్లు పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందటంతో వాళ్ల పారితోషికాలు ఊహకు అందనంత పెరుగుతున్నాయి. 'కేజీఎఫ్' తరవాత యశ్ గ్రాఫ్ పూర్తిగా మారిపోయింది. 'కేజీఎఫ్ 2' కోసం దాదాపు రూ.50 కోట్లు రెమ్యూనరేషన్ తీసుకున్నారని టాక్. 'టాక్సిక్' కోసం అటూ ఇటుగా రూ.75 కోట్లు అని శాండల్ వుడ్లో వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు రిషబ్ శెట్టి కూడా ఈ మార్క్ కు చేరుకొన్నాడు.

తెలుగులో తెరకెక్కుతున్న 'జై హనుమాన్' సినిమా కోసం రిషబ్ రూ.80 కోట్లు డిమాండ్ చేశాడని తెలుస్తోంది. యశ్‌తో సితార సంస్థ ఓ చిత్రాన్ని కమిట్ అయింది. అశ్విన్ గంగరాజు దీనికి దర్శకుడు. ఈ సినిమాకూ అటూ ఇటుగా రూ.80 కోట్లు డిమాండ్ చేసాడని తెలుస్తోంది. 'కాంతార' తో రిషబ్ కి పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు దక్కింది. 'కాంతార 2' దాదాపు రూ.300 కోట్లు సాధించింది. అందుకే ఇప్పుడు రిషబ్ శెట్టి పారితోషికం కూడా రెట్టింపు అయ్యిందని టాక్. 'కాంతార'తో రిషబ్ శెట్టి కి తెలుగులో మార్కెట్, అభిమానుల సంఖ్య పెరిగింది. అతని చిత్రాలకు మంచి ఓపెనింగ్స్ వస్తున్నాయి. దాంతో నిర్మాతలు కూడా రిషబ్ అడిగినంత ఇవ్వడానికి రెడీ అవుతున్నారని ఫిలిం నగర్లో వినిపిస్తోంది. తాజాగా తెరకెక్కుతున్న 'జై హనుమాన్' బడ్జెట్ రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ తో రూపొందుతోంది.


సితార ఎంటర్టైన్మెంట్స్ లో తెరకెక్కుతున్న సినిమా కూడా పెద్ద బడ్జెట్ సినిమానే. ఈ రెండింటిలో 'జై హనుమాన్' ముందుగా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ రెండు సినిమాల్లో ఏది హిట్ అయినా రిషబ్ రూ.100 కోట్ల హీరోల జాబితాలో చేరిపోతాడు. అదే జరిగితే .100 కోట్ల పారితోషికం అందుకొన్న తొలి కన్నడ హీరోగా రిషబ్ పేరు నిలిచిపోతుంది.

# అన్నతో సినిమా



'కమిటీ కుర్రాళ్లు' సినిమా సక్సెస్‌తో మంచి జోరు మీదున్నారు కొణిదెల నిహారిక. ఆ సినిమా పలు విభాగాలలో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను అందుకుంది. ఆ ఉత్సాహంతో మరిన్ని ప్రాజెక్స్ చేయడానికి ఆమె సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా సంగీత్ శోభన్ తో 'రాకాస' మూవీని నిహారిక నిర్మించింది. అది ఏప్రిల్ 3న విడుదల కాబోతోంది. ఇదిలా ఉంటే... ఇటీవల యదు వంశీ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే! ఇప్పుడామె నుంచి మరో క్రేజీ వార్త బయటకు వచ్చింది. తన సోదరుడు వరుణ్ తేజ్‌తో ఓ సినిమా నిర్మించడానికి రెడీ అయిందని తెలిసింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నారు. మేర్లపాక గాంధీ ఈ చిత్రానికి దర్శకుడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో ఈ చిత్రం విడుదల కానుంది. అయితే ఈ సినిమా తర్వాత వరుణ్ రెండు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అందులో ఒకటి నిహారిక నిర్మించనున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుందని సమాచారం. వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు చిత్రాల్లో ఒకదానికి అట్లీ దగ్గర అసోసియేట్‌గా పనిచేసిన బాలాజీ దర్శకత్వం వహించనుండగా, స్టోన్ బెంచ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

# ప్రశంసలు





టాలీవుడ్ యంగ్ హీరో సంతోష్ శోభన్ హీరోగా నటించిన లేటెస్ట్ లవ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ' కపుల్ ఫ్రెండ్లీ ' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై అజయ్ కుమార్ రాజు నిర్మించారు. ప్రేమ, యువత ఆలోచనలు, ఆధునిక సంబంధాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం వాలెంటైన్స్ డే స్పెషల్‌గా ఫిబ్రవరి 14న తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది. సంతోష్ శోభన్ సరసన మానస వారణాసి హీరోయిన్‌గా నటించగా, రాజీవ్ కనకాల, యోగిబాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

ఇటీవల విడుదలైన 'కపుల్ ఫ్రెండ్లీ' ట్రైలర్ సినిమా మీద ఆసక్తిని మరింత పెంచింది. చెన్నై బ్యాక్‌డ్రాప్‌లో లివింగ్ రిలేషన్‌షిప్ కాన్సెప్ట్‌ను కేంద్రంగా చేసుకుని తెరకెక్కిన ఈ ట్రైలర్, నేటి యువత జీవితాలను ప్రతిబింబించేలా ఉంది. పెళ్లి ఒత్తిడి నుంచి తప్పించుకుని నగరానికి వచ్చిన అమ్మాయి, తండ్రితో విభేదాల కారణంగా ఇంటి నుంచి బయటకు వచ్చిన అబ్బాయి... ఇద్దరూ కలిసి ఒకే రూమ్ షేర్ చేసుకోవడం నుంచి కథ మొదలవుతుంది. మొదట ఫ్రెండ్స్‌గా మారిన వీరు, ఆ తర్వాత ప్రేమలో పడటం, రిలేషన్‌షిప్‌ను మెయింటెయిన్ చేయడం వంటి అంశాలను సరదాగా, సహజంగా చూపించారు.

# మరో సారి

స్టార్ హీరో ధనుష్ కథానాయకుడిగా, దర్శకుడు రాజ్‌కుమార్ పెరియస్వామి రూపొందిస్తున్న భారీ చిత్రంలో ప్రముఖ నటి సాయి పల్లవి హీరోయిన్‌గా ఎంపికైంది. సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. గతంలో బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2'లో ధనుష్, సాయి పల్లవి జోడీకి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు మళ్లీ ఈ హిట్ కాంబో రిపీట్ కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది.

ధనుష్ నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిలింస్, ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న సంస్థల్లో ఒకటి. తమ ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా సాయి పల్లవికి స్వాగతం పలుకుతూ, "ఆమె అందం, శక్తి రెండింటి కలబోత. అందరి ఫేవరెట్ సాయి పల్లవికి చఱ55 టీంలోకి స్వాగతం. హిట్ కాంబో మళ్లీ వెండితెరపైకి వస్తోంది" అని పోస్ట్ చేసింది. గతంలో ధనుష్, సాయి పల్లవి కలిసి బాలాజీ మోహన్ దర్శకత్వంలో వచ్చిన 'మారి 2' చిత్రంలో నటించారు. ఈ సినిమాలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, ముఖ్యంగా 'రౌడీ బేబీ' పాట ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీంతో ఈ హిట్ జోడీ మళ్లీ తెరపై సందడి చేయనుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఇదిలా ఉండగా, ఈ చిత్రంలో ఇప్పటికే మరో కథానాయికగా యువతరం క్రేజీ హీరోయిన్ శ్రీలీలను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. జనవరి 30న ఆమెను టీంలోకి ఆహ్వానిస్తూ మేకర్స్ ప్రకటన విడుదల చేశారు. దీంతో ఇద్దరు ప్రముఖ హీరోయిన్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. వీరితో పాటు యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్‌ను ఈ చిత్రానికి సంగీత దర్శకుడి వ్యవహరిస్తున్నాడు. దీనిపై సాయి అభ్యంకర్ స్పందిస్తూ, ధనుష్‌తో పనిచేయడం ఒక కల అని, ఇది చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రాన్ని ఒక భారీ దృశ్యకావ్యంగా (మాగ్నమ్ ఓపస్) నిర్మిస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే వెల్లడించారు. వండర్‌బార్ ఫిలింస్‌తో పాటు ఆర్ టేక్ స్టూడియోస్ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగస్వామిగా చేరినట్లు ఇటీవలే ప్రకటించారు.



# ఫిక్స్ చేసేశాడా





నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం 'ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానుంది. తదుపరి నాని సుజీత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నారు. పూర్తిగా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. దీనికి 'బ్లడీ రోమియో' అనే టైటిల్ ఖరారైనట్లు సమాచారం. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాది రెండో భాగంలో మొదలుకానుంది. ప్రస్తుతం చిత్ర బృందం నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంపికలో నిమగ్నమై ఉంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించి నో వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాలో నాని సరసన పూజా హెగ్డే కథానాయికగా నటించనుందని సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన త్వరలో రానుందని తెలిసింది. ప్రస్తుతం నాని ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉండటం వల్ల సుజీత్ స్క్రిప్ట్ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఇందులో మలయాళస్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేక ఆకర్షణ.

# నిజమైన గ్రేస్

అలనాటి తార కల్పనా అయ్యర్ మరోసారి సోషల్ మీడియాలో సంచలనం సృష్టించారు. 45 ఏళ్ల క్రితం బాలీవుడ్‌ను ఊపేసిన 'అర్మాన్' (1981) సినిమాలోని 'రంభ హో' పాటతో అప్పట్లో యువతను ఉర్రూతలూగించిన ఈ నటి.. తాజాగా ఒక పెళ్లి వేడుకలో అదే పాటకు స్టెప్పులేసి ఆశ్చర్యానికి గురి చేశారు. ఏకంగా 70 ఏళ్ల వయసులోనూ ఆమె చూపించిన ఎనర్జీ, ఫిట్‌నెస్, గ్రేస్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఏజ్ జస్ట్ ఏ నంబర్ అనే మాటకు కల్పనా అయ్యర్ సరైన ఉదాహరణ అంటూ కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు.

1981లో విడుదలైన 'అర్మాన్' సినిమాలోని 'రంభ హో' పాట అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ పాటలో కల్పనా అయ్యర్ అందం, డాన్స్ మూమెంట్స్, ఎక్స్‌ప్రెషన్స్ ఆమెను ఓవర్‌నైట్ స్టార్‌గా మార్చాయి. ఆ కాలంలో ఐటమ్ సాంగ్స్‌కు ఇంత క్రేజ్ ఉండేది కాదు. అయినా సరే, కల్పనా అయ్యర్ ఆ పాటతో ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఇప్పుడు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత, అదే పాటకు ఆమె మళ్లీ నృత్యం చేయడం అభిమానులకు నాస్టాల్జియా ఫీలింగ్‌ను తీసుకొచ్చింది. వయసును లెక్కచేయకుండా, కాన్ఫిడెన్స్‌తో స్టెప్పులేయడం అక్కడున్న అతిథులను మంత్ర ముగ్ధులను చేసింది. కల్పనా అయ్యర్ డాన్స్ వీడియోపై నెటిజన్లు ప్రశంసల కురిపిస్తున్నారు. '70 ఏళ్ల వయసులోనూ ఇంత ఎనర్జీనా! నిజమైన స్టైల్, నిజమైన గ్రేస్ అంటే ఇదే.. మళ్లీ పాత రోజులు గుర్తొచ్చాయి' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'ఇప్పటి హీరోయిన్స్ కూడా ఇంత గ్రేస్ చూపించలేరు' అంటూ మరికొందరు ప్రశంసిస్తున్నారు.



# తప్పుకున్న డెకాయిట్

ఒకప్పుడు ఒక సినిమా వాయిదా పడింది అంటే అది అపశకునం అని ఫీల్ అయ్యేవారు. కానీ, ఇప్పుడు అది ఒక ట్రెండ్‌గా మారి పోయింది. మేకర్స్ చెప్పిన టైమ్ కి సినిమా రిలీజ్ అయితే అదే విశేషంగా మారుతోంది.

మేకర్స్ చెప్పిన టైమ్‌కి సినిమా రిలీజ్ అయితే అదే విశేషంగా మారుతోంది. కొన్ని సినిమాలు అయితే వాయిదాల మీదనే నడుస్తున్నాయి అని చెప్పొచ్చు. అలాంటి సినిమాల లిస్ట్ లో డెకాయిట్ కూడా చేరింది. అడివి శేష్ హీరోగా షానెయిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది. ఇక ఈ మూవీలో శేష్ సరసన మృణాల్ ఠాకూర్ నటిస్తోంది. ఇప్పటికే డెకాయిట్ నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు హైప్ కూడా పెంచేశాయి.

అన్ని బావుండి ఉంటే డెకాయిట్ గతేడాది క్రిస్మస్ కే రావాల్సింది. కానీ, మొదట హీరోయిన్ గా నటించిన శ్రుతి తప్పుకోవడం, ఆ సీన్స్ ని మళ్ళీ మృణాల్‌తో చేయించడంతో లేట్ అయ్యింది. అంతా ఓకే అనుకోని షూటింగ్ మొదలుపెట్టిన కొన్నిరోజులకే శేష్ కి సెట్ లో ప్రమాదం జరగడం, రెస్ట్ తీసుకోవడంతో షూటింగ్ ఫినిష్ కాలేదు. దీంతో క్రిస్మస్ నుంచి సమ్మర్ కి వాయిదా వేశారు. మార్చి 19 న పక్కాగా వస్తామని శేష్ బల్లగుద్ది మరీ చెప్పాడు. అయితే ఇప్పుడు ఆ డేట్ నుంచి కూడా డెకాయిట్ తప్పుకున్నట్లు తెలుస్తోంది.

డెకాయిట్ మరోసారి వాయిదా పడినట్లు సమాచారం. దానికి కారణం మార్చి 19నే పాన్ ఇండియా సినిమా ధురంధర్ 2 రిలీజ్ కానుంది. గతేడాది రిలీజ్ అయిన ధురంధర్ పార్ట్ 1 భారీ విజయాన్ని అందుకుంది. సెకండ్ పార్ట్ పై కూడా అభిమానులు భారీ అంచనాలను పెట్టుకున్నారు. ఇదే కాకుండా అదే రోజున యష్ టాక్సిక్ కూడా రానుంది. మొదట టాక్సిక్ కూడా వాయిదా పడుతుందేమో అనుకున్నారు. కానీ, అనుకున్న సమయానికే యష్ వస్తున్నట్లు సమాచారం. ఇక ఈ రెండు పెద్ద సినిమాల మధ్య నలిగిపోవడం ఎందుకని, డెకాయిట్ పక్కకి జరిగినట్లు టాక్.



Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.